# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 255 | హైదరాబాద్ | శుక్రవారం | 31-01-2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు


- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన మిగతా 2లో...

# పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



- పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం
- బెంగళూరు ఎక్ స్టెప్-ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం




**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతి నిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల లో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోంది. గురువారం నాడు, మిగతా 2లో...

## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

- రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళు లర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళు లర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం మిగతా 2లో...

## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు మిగతా 2లో...

## పీజీ మెడికల్ సీట్ల కోటాపై సుప్రీం తీర్పు శరాఘాతం

- కేంద్రంపై బిజెపి ఎంపిలు ఒత్తిడి తేవాలి : హరీష్



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

పీజీ మెడికల్ సీట్లలో 50శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించేలా మిగతా 2లో...

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

- హిమాచల్ సీఎంతో భట్టి విక్రమార్క భేటీ



2లో

# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్
- నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఏటిసి సమాచారం ఇచ్చి, 30 సెకన్లలోనే ప్రమాదం
- 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

2లో






ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 31 జనవరి 2025

# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

**వాషింగ్టన్, ప్రజాక్షేత్రం:**

అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది.అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాన్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం:**

రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# పీజీ మెడికల్ సీట్ల కోటాపై సుప్రీం తీర్పు శరాఘాతం

మొదటిపేజీ తరువాయి

ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు వల్ల స్థానిక విద్యార్థులు వైద్య విద్య చదివే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలని విజ్ఞప్తి చేశారు.2025 నాటికి తెలంగాణలో ఉన్న 2,924 పీజీ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ ప్రకారం 1,462 సీట్లు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు వచ్చేవని, తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ 1,462 సీట్లు కూడా ఆల్ ఇండియా కోటాలోకి వెళ్లిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఉంటూ మెడికల్ పీజీ చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది శరాఘాతంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఏపీ విద్యార్థులు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోబోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, పీజీలో ఇన్ సర్వీస్ కోటా అనేది ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచ్‌కు వెళ్లాలని, తీర్పుపై స్టే తీసుకురావాలని భారాస పక్షాన డిమాండ్ చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు




**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ బెదిరింపులు కావడం కలకలం రేపింది. ఓ ఆగంతకుడు సైబరాబాద్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా, ఈ బాంబు బెదిరింపు కాల్ ఫేక్ అని తేలింది. కామారెడ్డికి చెందిన ఓ వ్యక్తి ఈ కాల్ చేసినట్టు గుర్తించారు. అయితే, నిందితుడికి మతిస్థిమితం లేదని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

## - మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు

**నిజామాబాద్,ప్రజాక్షేత్రం**



కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# తీరిన విద్యుత్ తీగల సమస్య

## - హర్షం - వ్యక్తం చేసిన రైతు



**పెద్దేముల్ జనవరి 30(ప్రజాక్షేత్రం):**

ప్రజాక్షేత్రం దినపత్రికలో ఈనెల 22న "పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు పొలంలో వేలాడుతుండటంతో, ఏ క్షణం ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని రైతులు ఆందోళన చెందారు. అయితే రైతు తెలిపిన వివరన మేరకు ప్రజాక్షేత్రం దినపత్రికలో వార్తను ప్రచురించాము. దీంతో అధికారులు స్పందించి విద్యుత్ తీగలను పైకి కట్టడమే కాక రెండు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు సమస్య తీరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాక్షేత్రం ఎఫెక్ట్**


ప్రజాక్షేత్రం
22 Jan 2025 - Page 5

పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

- రెండు నెలలుగా స్పందించని విద్యుత్తు అధికారులు.
- పొలం ...
- ... వహించిన తీవ్ర ప్రాణనష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది.
- రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
- ఏఈ దృష్టికి తీసుకెళ్లిన స్పందించిన వైనం.

పెద్దేముల్ జనవరి 21(ప్రజాక్షేత్రం):

రెండు నెల నుండి స్పందించని విద్యుత్ అధికారులు... నక్క శ్రీనివాస్.

# జిహెచ్ఎంసిలో కాంగ్రెస జెండా ఎగురేస్తాం

## - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్దిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

బెంగుళూర్‌లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్నియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం, పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఈ బెస్ట్ ప్రాక్టీసులను కూడా తెలంగాణా విద్యా శాఖలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాలికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్ధతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి

మొదటిపేజీ తరువాయి

అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

మొదటిపేజీ తరువాయి

నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు. .

## మరోసారి గొప్ప మనసు చాటుకున్న ఎస్ నారాయణ రెడ్డి

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.
- గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన అండగా ఉంటా.
- కోట్ పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి.



**పెద్దేముల్ జనవరి 30(ప్రజాక్షేత్రం):**

మరోసారి గొప్ప మానవత్వాన్ని చాటుకున్న కోట్ పల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి. మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడి ఆశప్ప.. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి బాధిత కుటుంబాన్ని సంప్రదించి, ఆశప్ప మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి.. కుటుంబ సభ్యులకు తన వంతుగా ఆర్థిక సాయం రూ.5వేల నగదు డబ్బులను తక్షణమే కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ క్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఆశప్ప మరణించడం బాధాకరం ఆయన వెల్లడించారు. ఈ మేరకు గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనారోగ్యంతో మరణించిన ఆశప్ప కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చంద్రయ్య, మస్తకార జిల్లా డైరెక్టర్ తెరవటి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి. మైపూస్ హర్షవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, యువ నాయకుడు పీటర్. యాదప్ప సంగం వెంకటయ్య, తాడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ పేరుతో ప్రజల ఆస్తులు అమ్మితే ఊరుకోం

- అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి,జనవరి 30 (ప్రజాక్షేత్రం):**

కాలనీ కమిటీ పేరుతో ప్రజల ఆస్తులు అమ్మితే చూస్తూ ఊరుకునేది లేదని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ హెచ్చరించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ 1979లో విశాలమైన రోడ్లు 95 ప్లాట్లతో పురుడు పోసుకుందని తెలిపారు.దీనిని టీచర్స్ కాలనీ హౌసింగ్ బోర్డ్ సొసైటీ గా రిజిస్ట్రేషన్ చేయించి అధ్యక్ష, కార్యదర్శి తో పాటు మొత్తం ఏడు మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి కాలనీ బాగోగుల కోసం తొలినాళ్లలో పాలకవర్గం కాలనీ అభివృద్ధి కృషి చేసిందని సతీష్ యాదవ్ తో పాటు కాలనీవాసి మాజీ కమిటీ మెంబర్ యోగా రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా హౌసింగ్ బోర్డ్ సొసైటీ పేరిట సుమారు 8 ప్లాట్లు ఉండగా ప్రస్తుత కమిటీ ఇతర అభివృద్ధి పనుల పేరిట సుమారు రూ.60 లక్షల విలువ గల ప్లాటును కేవలం రూ.28 లక్షలకు అమ్మి లోపల కొంత డబ్బును పంచుకున్నట్లు తెలుస్తోందని వారు ఆరోపించారు.కాలనీలో రావుల చంద్రశేఖర రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ భవనం కోసం రూ.15 లక్షలు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టగా స్లాబ్ లెవల్ నిర్మించి నిధులు సరిపోక వదిలిపెట్టారని వారు గుర్తు చేశారు.అట్టి భవనాన్ని తిరిగి పునర్నిర్మాణం చేయడం పేరిట అతి తక్కువ ధరకు ప్లాటును విక్రయించడం సరికాదని వారు ఆక్షేపించారు. సొసైటీని మరింత బలోపేతం చేసేది పోయి ఉన్న ఆస్తులను అమ్మి ప్రజాధనాన్ని కొల్లగొట్టడం చట్ట వ్యతిరేకమని అన్నారు.ఇటీవల విక్రయించిన ప్లాటు రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయించి కాలనీ అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు.అలాగే 201 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో యోగా సెంటర్ పేరిట చిన్న షెడ్డు నిర్మించి గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించి నేడు చుట్టూ ప్రహరీ నిర్మించి సుమారు అర ఎకరం భూమిని కబ్జా పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త గొల్ల శంకర్,మోహన్ గౌడ్, బొడ్డుపల్లి సతీష్,గౌనికాడి యాదయ్య,శివకుమార్, రమేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల అభివృద్ధికి కృషి..!

- 9వ వార్డులో సీసీ రోడ్డు పనులు
- ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి

**తాండూరు, జనవరి (ప్రజాక్షేత్రం):**



పట్టణంలోని వార్డుల అభి వృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని తాండూరు వ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి అన్నారు. గురు వారం తాండూరు పట్టణం 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను చైర్మన్ బాల్ రెడ్డి స్థానిక నేతలు మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, బంటు మల్లప్ప ముదిరాజ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుం దని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాకారంతో తాండూరు పట్టణం లోని వార్డుల అభివృద్ధి జరుగుతుందన్నారు. పాలక వర్గం పదవీ కాలం ముగిసినా కూడా ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడంలో దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కాలనీలో రొ డ్డు నిర్మించడం పట్ల ఎమ్మె ల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**చండూరు,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ దిమ్మె జెండా ఆవిష్కరణ సభలో%ఎ%ఆయన మాట్లాడుతూ,దున్నేవాడికి భూమి కావాలనిపోరాడింది ఎర్ర జెండానే అని ఆయన అన్నారు.కేంద్రంలో బిజెపి మతోన్మాదం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నా రని, రాజ్యాంగాన్నిమోడీ ఖునిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత వైద్యం, సామాజిక న్యాయం, అందరికీ సమానత్వం కావాలని పోరాడుతున్నది ఎర్ర జెండా అని వారు కొని యాడా రు.ఎన్నికల ముందుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు మాత్రమే అమలైందని, ప్రజలకు ఇచ్చిన మిగతా హామీలు కూడా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారుతున్నారు కానీ ప్రజల బ్రతుకులు మారడం లేదని ఆయన అన్నారు.మోడీ ప్రభుత్వంఒకే దేశం ఒకే ఎన్నిక కాదు అని ఒకే విద్య, ఓకే వైద్యంఅమలు చేయాలని, విద్య, వైద్యం వ్యాపారంగా మారాయని ఆయన అన్నారు. బూర్జువా పార్టీలు పెట్టుబడిదారుల కోసంపనిచేస్తాయని, పేదలు , సామాన్యులు,రైతులు, కార్మికుల కోసం పోరాడేది ఒక ఎర్ర జెండా మాత్రమే అని ఆయన అన్నారు.అనంతరంనేర్మ ట గ్రామంలో 12 కుటుంబాలు సిపిఎం మాతృ సంస్థలో చేరారు.వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వం కూడా ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం,సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శిఏర్పుల యాదయ్య,సిపిఎం మునుగోడు మండల కార్యదర్శిసాగర్ల మల్లేష్,సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎంనాయకులుఅచ్చిన శ్రీనివాస్,కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య,కక్కునూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్లపల్లి గ్రామంలో ఘనంగా ఊరడమ్మ జాతర

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- భారీ ఎత్తున పాల్గొన్న జనం.
- భవిష్యవాణిని వినిపించిన జోగిని
- ఆకట్టుకున్న పోతురాజు విన్యాసాలు.






**పెద్దేముల్ జనవరి 29(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి గ్రామంలో బుధవారం ఊరడమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతర వేడుకల్లో గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేశారు. ఈ క్రమంలో గ్రామంలోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని వాడవాడనా ఊరేగించి, గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భవిష్యవాణిని వినిపించిన జోగిని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని.. గ్రామానికి ఎలాంటి కీడు సంభవించొద్దని అమ్మవారికి తన వాణి వినిపించారు. ఈ నేపథ్యంలో పోతురాజు విన్యాసాలు గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో గ్రామ యువకులు, నృత్యాలతో ఆటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బంటు చంద్రప్ప, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి కురువ మల్లప్ప, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, అంజిలప్ప, గౌరే పటేల్, మాజీ వార్డ్ మెంబర్ బంటు రవి, గ్రామ యువకులు బంటు శీను, రామ్ రెడ్డి, ఎస్. నరసింహులు, బంటు సాయన్న, బంగరి నవీన్, మొగులప్ప, వెంకట్, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవి కాలం పూర్తి..!




- మున్సిపల్ కార్యాలయం ముందు సన్మానంతో వీడ్కోలు

**తాండూరు జనవరి 30(ప్రజాక్షేత్రం):**

తాండూరు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాజీలుగా మారారు. గురువారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులకు అధికారంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి తాజా మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, తాజా మాజీ కౌన్సిలర్లకు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డి ఆధ్వ ర్యంలో సన్మానం నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు పట్లోళ్ల రత్నమాల నర్సింలు, సాజిద్ అలీ, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, అబ్దుల్ రజాక్, ప్రభాకర్ గౌడ్, బోయరవి, వెంకన్న గౌడ్, బోంబీనా, సల్మా ఫాతిమా, ఆఫ్రీన్ జవేరియా, భీంసింగ్, ప్రవీణ్ గౌడ్, బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, మాజీ కౌన్సిలర్లు వరాల శ్రీనివాస్ రెడ్డి, అశ్విని గుండప్ప, ముక్తార్ నాజ్, ఎర్రం వసంత, బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, మాజీ కౌన్సిలర్లు సాహు శ్రీలత, బాలప్ప, పూజా రజనీకాంత్, బంటారం లావణ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖవి, వెంకట్రామ్ నాయక్, మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇంచార్జ్ శానిటరీ ఇను స్పెక్టర్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మహాత్మగాంధీకి వినతి పత్రం

- మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి




**వలిగొండ జనవరి 30( ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా,వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు. అప్రోజు మండల నాయ కుల సమీక్షంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం పూల మాలవేసి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం ఎన్నికల సంద ర్భం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తుమ్మల వెంకట్రె డ్డి. ముద్దసాని కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకొని. గెలిచిన తర్వాత మాట తప్పిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు ఉచిత కరెంటు ఫ్రీ బస్సు తప్ప .ఏవి పూర్తి కాలేదన్నారు .స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ను ఓడించి సరియైన బుద్ధి చెప్తారు అన్నారు .హామీలు ఇప్పటికైనా నెరవేర్చాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

## భద్రేశ్వరుని అనుగ్రహంతోనే అన్నదాన సత్రం

- స్లాబ్ నిర్మాణానికి ఘనంగా పూజలు
- పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి
- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్



**తాండూరు, జనవరి (ప్రజాక్షేత్రం):**

తాండూరు పట్టణం భద్రే శ్వర దేవాలయంలో స్వామి అనుగ్రహంతో అన్న దాన సత్రం నిర్మా ణం జరుగు తోందని పలువురు అన్నా రు.శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అన్నదాన సత్రంకు స్లాబ్ నిర్మాణ పూజ చేశారు. ఈ కార్యక్రమానికి తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, దేవాలయ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్‌లు పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భద్రేశ్వర దేవాలయంలో అన్నదాన సత్రంతో భక్తులకు నిత్య అన్నదానం అందుబాటులోకి రావడం శుభపరిణామం అని అన్నారు. భద్రేశ్వరుని చెంత అన్నదానం కార్యక్రమంతో దేవాలయానికి ప్రతిష్ట పెరుగుతుందన్నారు. త్వరలోనే అన్నదాన సత్రం పూర్తి చేసేందుకు అందరు తమవంతు తోడ్పాటు అందిచాలన్నారు.ఈ కార్యక్రమంలో భావిగి భద్రేశ్వరుని వారసులు శివకుమార్ స్వామి, దేవాలయ ఈఓ శేఖర్ గౌడ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, వీరశైవ సమాజం కార్యదర్శి లింగదలి రవికుమార్, వీరశైవ యువదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 31 జనవరి 2025

# ఘనంగా చేనేత కళాకారుల ఆత్మీయ సమావేశం

- సెల్ ఫోన్ ద్వారా సందేశమిచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- చేనేత పరిరక్షణ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ,ఎస్సై



**చండూరు,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

చండూరులోని చేనేత సహకార సంఘ భవనంలో గురువారం చేనేత సహకార సంఘం మరియు చేనేత పరిరక్షణ సేవాసమితి (సిపిఎస్) ఆధ్వర్యంలో చేనేత కళాకారుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది సంఘం చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు,తాజా మాజీ కౌన్సిలర్లు చిలుకూరి రాధిక శ్రీనివాస్,గుంటి వెంకటేశం, ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎంపీటీసీ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీను,మాస్టర్ వివర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు,జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి, తదితరులు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వ పథకాల విషయంలో అంతా కలిసికట్టుగా ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అర్హులైన వారందరికీ జియో ట్యాగులు ఇప్పించే విషయంలో చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు.సంఘం చైర్మన్ జూలూరు శ్రీనివాసులు మాట్లాడుతూ త్రిఫ్ట్ ఫండ్ ఎప్పుడు ప్రారంభం అయ్యేది ఎలా ప్రారంభం అయ్యేది వివరించారు.కొత్తగా జియో ట్యాగ్ లు ఎప్పుడు వచ్చేది ఎలా దరఖాస్తు చేసేది తెలిపారు అనంతరం తాజా మాజీ కౌన్సిలర్లు చిలుకూరి రాధిక శ్రీనివాస్,గుంటి వెంకటేశంలతోపాటు కార్యక్రమానికి హాజరైన అతిథులను చైర్మన్ జూలూరు శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్మికులను ఉద్దేశించి సెల్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ పథకాల విషయంలో కార్మికులు అధైర్య పడద్దని అన్ని విధాల తాను అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి కార్మికుల సమస్యలను తెలియజేస్తానని భరోసా కల్పించారు. కొత్తగా జియో టాగ్ లు ఇప్పించాలని, ఇప్పటికే జియో ట్యాగ్ పొందిన వారికి అనవసర నిబంధనలు విధించకూడదని కార్మికులు కోరడంతో ఆయన స్పందిస్తూ ఓ వినతి పత్రం రూపంలో తన వద్దకు వస్తే అన్నింటిని పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారుసిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ,ఎస్సై చండూరు చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) క్యాలెండర్ ను సీఐ వెంకటయ్య, ఎస్సై వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి హాజరైన ముఖ్యులతో కలిసి కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు చిట్టిపోలు వెంకటేశం కర్నాటి సత్తెమ్మ మేనేజర్ తిరందాసు బిక్షమయ్య మాజీ అధ్యక్షుడు ఏలే సత్తయ్య కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు రాపోలు వెంకటేశం మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,పద్మశాలి సంఘం కోశాధికారి చిలుకూరి రామ్మూర్తి,ఏలే సుధాకర్, పులిపాటి గోపయ్య, తిరందాసు గోపాలు,గంజి వెంకటేశం,రాపోలు సత్తయ్య,సిపిఎస్ గౌరవాధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందేబోయిన వెంకటేష్ యాదవ్



**కోదండాపురం,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండాపురం గ్రామంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందేబోయిన వెంకటేష్ యాదవ్ ఆద్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహాలు ఆయుధాలుగా,అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వతంత్రాలు ప్రసాదించిన మహా నాయకుడు అని,సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన గొప్ప మహా నాయకుడు అని గుర్తు చేసుకున్నారు..జాతిపిత మహాత్మా గాంధీ మనందరి హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవచించి ఆచరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మనీయులని ఈ ప్రపంచానికి సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శ ప్రాయం అనుసరణీయణం అని అన్నారు...ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ సుంకన్న, నర్సి రెడ్డి,నాగరాజు, అల్లా బకాష్,చాగాపురం అల్లా బకాష్ ,తిరుమల్, పుల్లారెడ్డి, తిరుపతి,నరసింహ, రవీంద్రబాబు,మహేష్ చారి, మధు నాయుడు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణంతో వార్డులకు మహర్దశ..!

- మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి
- 24వ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభం



**తాండూరు, జనవరి 30(ప్రజా క్షేత్రం)**

రోడ్ల నిర్మాణంతో వార్డులకు మహర్దశ వస్తుందని తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణం 24వ వార్డులో ఎస్ఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈకార్యక్రమానికి చైర్మన్ బాల్ రెడ్డి హాజరై వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ తో కలిసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.పాలకవర్గం చివరి దశలో వార్డుకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమని, పనులు వేగంగా చేపట్టడం కూడా సంతోషకరమన్నారు. కౌన్సిలర్ సాహు శ్రీలత మాట్లాడుతూ కౌన్సిలర్ పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు ఉప్పరి మల్లేశం, చంద్రమోహన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మైపూస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త చదారంతో సైడ్ డ్రైన్..!

- దోమల బారిన పడుతున్నామంటూ కాలనీవాసులు.
- రోడ్లపైకి మురుగునీరు



**బంటారం జనవరి 30(ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండల కేంద్రంలో మురుగు కాల్వ చెత్త చెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు సాఫీగా వెళ్లలేక రోడ్లపైకి మీరు మొత్తం ప్రవహిస్తున్నాయి. దీంతో కాలనిలో మొత్తం దుర్వాసనను వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు నీరు సైడ్ డ్రైన్ లో ఒకే చోట ఉండటంతో ఇళ్లలోకి దోమలు వస్తున్నాయని మొరపెట్టుకుంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఈ మురుగు కాల్వలో నీరు నిలవకుండా సాపీగా వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు

- ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి జనవరి 30(ప్రజాక్షేత్రం)**

సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం అందించిన మన జాతిపిత మహాత్మాగాంధీ అని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సహాయ నిరాకరణ, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా డూ ఆర్ డై (సాధించు లేదా మరణించు) ఉద్యమాన్ని నడిపి పలుమార్లు జైలుకు వెళ్లారనీ, సత్యం,అహింస లు దేవునితో సమానమని, వాటినే ఆయుధాలుగా మలుచుకొని గాంధీ చొరవతో లక్షల మంది త్యాగాలతో 1947 ఆగస్టు 15 స్వాతంత్రం పొందారని అన్నారు.నవభారత నిర్మాణానికి మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని, దేశం కోసం అత్యున్నత త్యాగాలను చేశారని అన్నారు. ఓటు, సత్యగ్రహం ఈ రెండు ప్రజల చేతిలోని ఆయుధాలు అని, శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందనీ మహాత్ముడు అన్నారని తెలిపారు. గాంధీ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైరవిహారం..!

- బాలుడికి తీవ్ర గాయాలు.
- బంటారం గ్రామంలో ఘటన.



**బంట్వారం జనవరి 30 (ప్రజాక్షేత్రం) :**

బంట్వారం మండల కేంద్రంలో వడ్డే తరుణ్ వయసు 6 సం"రాలు అనే బాలుడు ఆరుబయట ఆడుకుంటుం డగా ఒక్క సారిగా పిచ్చి కుక్క దాడి చేసింది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్కి కాల్ చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న గ్రామస్తులు వెంబడించి ఆ పిచ్చి కుక్కను చంపా రు. అక్కడకి చేరుకున్న 108 సిబ్బం ది ఈయంటి మోహన్ పైలట్ బాల్ రాజు కుటుంబీకుల కోరిక మేరకు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఇప్పటికే గ్రామంలో 15 నుండి 20 మందికి పైగా పలుసార్లు పాటు వేసింది. దీంతో హాస్పిటల్ పాలైయినారు సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న"నిమ్మకు నీరెత్తినట్లుగా"చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు. అధికారుల స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### గోవర్ధనగిరి గ్రామంలో గుంత తీసే క్రమంలో

## ఇద్దరి ఉపాధి హామీ కూలీలు మృతి..

- మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా..



ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

**సిద్దిపేట జిల్లా జనవరి 30(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో గుంత తీసే క్రమంలో ఇద్దరి ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాల పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. ఉపాధి హామీ లో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.మరణించిన, గాయపడిన

### ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో

## ఘనంగా ఎన్లైట్మెంట్ వేడుకలు



**ఎర్రవల్లి,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎన్లైట్మెంట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డా.శ్రీ. గౌరు తిరుపతి రెడ్డి,ఎన్ వి సాంబయ్య, కమాండెంట్ ఆఫ్ టెన్త్ బెటాలియన్, డి.ఎస్.పి శ్రీనివాస్,ఈసీజీ డైరెక్టర్ శివప్రసాద్,విద్యావేత్త సాంబయ్య పోతురాజులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకై తన ఇన్స్టిట్యూషన్ ఎన్నో సదుపాయాలు చేకూర్చిందని వాటిని విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని, సర్వతో ముఖాభివృద్ధి చెందాలని ఆశించారు. సాంబయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో మంచి విద్యా ప్రమాణాలను అందించాలని ఆశతో చైర్మన్ గారు మీకు అన్ని వసతులు కల్పించా రు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోనే భాగంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గౌరు.విష్ణువర్ధన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు,క్యాంపస్ ఇన్చార్జి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పరధ్యానంతో డ్రైవింగ్ చేయకు ప్రమాదానికి గురికాకు


- అమ్మ జన్మనిస్తుంది హెల్మెట్ పునర్జన్మనిస్తుంది
- రహదారి భద్రత పై అవగాహన




**భద్రాచలం,జనవరి 30( ప్రజాక్షేత్రం):**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్,డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్కు వచ్చిన వాహన దారుల కు మరియు భద్రాచలం రామాలయం ఆటో యూనియన్,బస్టాండ్ ఇన్ గెట్ ఆటో యూనియన్,టాక్సీ స్టాండ్ యూనియన్ రోడ్ సేఫ్టీ భద్రత నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై 30 వ రోజు అయినందువలన రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ద్విచక్ర వాహనదారులకు,కార్ డ్రైవర్లకు,ఆటో డ్రైవర్లకు,లారీ డ్రైవర్లకు,బస్సు డ్రైవర్లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత పై అవగాహన సదస్సు, వాహనాలు వినియోగించడం, ట్రాఫిక్ రూల్స్ అనుసరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల నివారణకు ఇవి పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం,తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**నాంపల్లి,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భూషిపాక నరేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పీడీత వర్గాల ప్రదాత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా వారికి పాలాభిషేకం కార్యక్రమం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఇతర వర్గాలు కలిసి పాలాభిషేకాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు భూషిపాక ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తు గడువు ఒక్కరోజు మాత్రమే.

- దరఖాస్తు కోసం జనవరి 31 లాస్ట్ డేట్.
- అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి.. ఏఈఓ వినయ్

**పెద్దేముల్ జనవరి 30(ప్రజాక్షేత్రం):**

రైతు భరోసా కోసం దరఖాస్తు గడవు ఇంకా ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉంది అని ఏఈఓ వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఇంకా అర్హత కలిగిన రైతులు ఎవరైనా ఉంటే ఈ నెల 31 చివరి తేదీ అని స్పష్టం చేశారు. జనవరి1, 2025 వరకు ఎవరైతే కొత్తగా పట్ట పాస్ బుక్ లు పొందిన రైతులు.. రేపు మధ్యాహ్నం వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు.

## కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వలిగొండ,జనవరి 30 (ప్రజాక్షేత్రం):**



యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పట్టణంలో ఫిబ్రవరి 2న కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వలిగొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూసుకురి లింగం కోరారు.మండల కేంద్రంలోని వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుంభంట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ శంకర్ కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది.ఫిబ్రవరి రెండున ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుంది వెళ్లేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కంటి పరీక్షలు చేసి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారు అని అన్నారు.

## శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిషనర్‌గా యోగేష్

**శంకర్‌పల్లి జనవరి 30(ప్రజాక్షేత్రం):**



శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఎ యోగేష్ గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తు తం యోగేష్ నార్సింగ్ మున్సిపల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా పదోన్నతి పై శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేసిన కమిషనర్ శ్రీనివాస్ జిహెచ్ ఎంసి పరిధిలోకి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ యోగేష్ మాట్లాడు తూ మున్సిపాలిటీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన కమిషనర్ కు మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన సిబ్బంది



**శంకర్ పల్లి జనవరి 30(ప్రజాక్షేత్రం):**

మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ గురువారం జిహెచ్ఎంసి పరిధిలోకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పురపాలక వార్డు ఆఫీసర్లు, సిబ్బంది కమిషనర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఏడాది పాటు కమిషనర్ గా ఉన్న శ్రీనివాస్ పట్టణంలోని 15 వార్డుల అభివృద్ధికి కృషి చేశారని వారన్నారు. పట్టణమంతా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండటానికి కమిషనర్ కీలక పాత్ర పోషించారని సిబ్బంది పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిధులు మంజూరు:ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి,జనవరి 30 (ప్రజాక్షేత్రం):**

వనపర్తి నియోజకవర్గం లోని అంగన్వాడి కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు 1 కోటి 8 లక్షల 50 వేలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. ఈ మేరకు 25 అంగన్వాడీ కేంద్రాలు,23 ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఒక్కో అంగన్వాడి కేంద్రానికి రెండు లక్షల 50 వేలు, పాఠశాలలకు 2 లక్షల చొప్పున ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రానున్న కాలంలో ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా లయాలను నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేసిందని వివరించారు.

# గోవర్ధనగిరి ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి

- మృతుల కుటుంబాలకు చెరో 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- సీపీఎం నాయకులు శివరాజ్





**సిద్దిపేట జిల్ల జనవరి 30(ప్రజాక్షేత్రం):**

అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజువారి కూలీలుగా పనిచేస్తున్న ఇదే గ్రామానికి చెందిన గందారం సారవ్వ, వీరి బిడ్డ అన్నోజు మమత గురువారం కూడా ఉపాధి హామీ పనికి వెళ్లి మట్టి తీస్తున్న(గుంత) తీసే క్రమంలో పైనుంచి మట్టి పిల్లలు రాళ్ల బండలు పడడంతో కూలీలు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వీరితోపాటు ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ముగ్గురికి గాయాల పాలయ్యారు.ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈరోజు రెక్క ఆడితే గాని డొక్క నిండని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళల మరణించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఎంపీడీవో, క్వాలిటీ కంట్రోలర్, మరియు ఇతర అధికారుల పర్యవేక్షణలోపించడం మూలంగానే ఈ ఘటన జరిగింది. గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పని జరిగే ఎత్తైన గుట్ట లాంటి భూమి మీద గత రెండు రోజుల నుంచి భూమి వదులు ,పదును కావాలని నీరు నిల్వ చేసి మట్టిని తడపడం జరిగింది, ఇలా చేసిన ఉపాధి హామీ అధికారులు పైనుంచి మట్టి పేళ్ళలు, బండరాళ్లు పడతాయన్న ఆలోచన చేయకుండా ఎక్కడైతే నీరు తడిపరో అక్కడే గురువారం కూలీలతోటి పనులు చేయించడం మూలంగా వీరి నిర్లక్ష్యం తోటి ఈరోజు ఇద్దరు కూలీల మృతికి కారణమయ్యారు.

ఉపాధి హామీ కి వెళ్లే కూలీలకు రక్షణ లేకుం డా పోయింది, ఉపాధి హామీ పనులను సంబంధిత ఏ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం వలన ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయి. ప్రభుత్వం సంబంధిత అధికారులను తొలగించి మృతి చెందిన కూలీల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాల మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్

**వలిగొండ,జనవరి 30 (ప్రజాక్షేత్రం):**



సోషల్ మీడియాలో ఆశ చూపడం ),ఉపాధి కల్పిస్తామని వచ్చే పోస్టులను ఎట్టి పరిస్థితిలో నమ్మవద్దని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు.స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై కని పెంచినతల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిల్చవద్దని సూచించారు.ఎవరైనా డ్రగ్స్ వారు ఉంట సమాచారం తెలిపి వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాజం కోసం సహకరించాలన్నారు.చదువుపై శ్రద్ధ వహించి,ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు.

## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ సేవలు అభినందనీయం యూజేఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ బృందాన్ని కొనియాడిన విజిలెన్స్ ఓఎస్డీ కింజరాపు ప్రభాకర్

**విశాఖపట్నం,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూజేఎఫ్) సేవలు అభి నందనీయమని విశాఖలోని ప్రాంతీయ నిఘా, అమలు శాఖ ఓఎస్డీ (విజిలెన్స్ శాఖ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) కింజరాపు ప్రభాకర్ కొనియాడారు.గురువారం ఎంవీపీ కాలనీలోని ఆయన కార్యాలయంలో యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ బృందం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుంది.ఇటీవల కాలంలో యూజేఎఫ్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాల్ని వర్మ వివరించగా ప్రభాకర్ అభినందించారు.ప్రభాకర్ ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో వర్మ బృందం ఆయనకు పుష్ప గుచ్ఛమిచ్చి అభినందించింది.యూజేఎఫ్ డైరీలను కూడా అందజేసింది. సమాజానికి జర్నలిస్టులే వెలుగు దివ్వెలు అని ప్రభాకర్ ఈ సందర్భంగా చెబుతూనే.. భవిష్యత్తు కాలంలో యూజేఎఫ్



మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## పంచాయతీ అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు

- మునిదేవునిపల్లి సర్వేనెంబర్ 60లో అక్రమ నిర్మాణాలు.



**కొండాపూర్ జనవరి 28(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ సర్వేనెంబర్ 60లో ఎలాంటి అనుమతులు లేకుండా హైదరాబాద్ కు చెందిన బడా రియాల్టర్ ఆనంద్ కుమార్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో నాలా కన్వర్షన్ లేకుండా బిల్డింగ్ నిర్మాణాల కొరకు పునాది పనులు కొనసాగుతున్నాయి. ఓవైపు జిల్లాస్థాయి అధికారులు అక్రమాలకు పాల్పడం వారిపై చర్యలు తీసుకోమన్న గ్రామ సంబంధిత పంచాయతీ సెక్రెటరీ వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో తెలియని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ కార్యాలయంలో దాదాపు 20 రోజుల నుండి సర్వేనెంబర్ పై ఓవైపు రైతులు రియాక్టర్ల మధ్యల గొడవలు జరుగుతున్న నాకేం సంబంధం లేదన్నట్టుగా పంచాయతీ సెక్రెటరీ అక్రమ నిర్మాణాలను ఎందుకు ఆపడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు లేని పక్షంలో జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ వివరణ కొరకు ఫోన్ చేయగ ఫోన్ ఎత్తని పరిస్థితి.

# ప్రజల ఆశీస్సులతో వైసిపి బలోపేతం

- దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లికి ఘనసత్కారం
- దక్షిణంలో పలువురికి వరించిన పార్టీ పదవులు

**విశాఖపట్నం,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

ప్రజలు ఆశీస్సులతో మళ్ళీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.వైసీపీ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం పలు అధ్యక్ష పదవులను అందించిందన్నారు.ఈ మేరకు దక్షిణ నియోజకవర్గంలో నూతనంగా అధ్యక్ష పదవులకు నియామకమైన పలువురు పార్టీ శ్రేణులు గురువారం వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి గజమాలతో సత్కరించి జై జగన్.. జై వాసుపల్లి అంటూ ఆనందం వ్యక్తం చేశారు.దక్షిణ నియోజ కవర్గం



లో పార్టీ కష్ట కాలంలో కూడా శ్రమిస్తున్న పలువురి వైసిపి నాయ కులను కార్యకర్తలను గుర్తించి అధిష్టానానికి సిఫార్సు చేశారు.ఈ మేరకు జిల్లా వైసీపీ ఇటీవల విడుదల చేసిన పలు పదవులకు దక్షిణం నుండి విశాఖ జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్ , సౌత్ బూత్ లెవెల్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్, వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజ్ పాత్రుడు, సౌత్ బిసి సెల్ అధ్యక్షులు బొండాడ వెంకటరమణ, సౌత్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహ మ్మద్ అబ్దుల్ షకిల్,సౌత్ మహిళా విభాగం అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ అంగనవాడి వింగ్ అధ్యక్షులు కొంతాల కృష్ణవేణి, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు మహేష్, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, సౌత్ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు గోర పాటి శివ ఎన్నికయ్యారు.వీరంతా వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి పార్టీ అభివృద్ధికి,ప్రజల సమస్యలతో నిరంతరం కృషి చేయడం గుర్తిం చడంతో పలు పదవులు వరించాయి. ఈ సందర్భంగా వాసుపల్లి గణే ష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడం వైకాపాకి కొత్త ఏమీ కాదన్నారు. కూటమి ప్రభుత్వం అబద్దా లతో అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేక పోయిందన్నారు. పైగా జగనన్న నేరుగా అందించిన పథకాలు, సచివాలయాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లకు 10,000 పెంచుతామంటూ ఉద్యోగాల్లోం చి తీసేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ లో ఒక్క సిక్స్ కొట్టలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటల గారడీతో మభ్యపెడు తుండడం ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. అందుకే మళ్ళీ జగనన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.మళ్లీ వైసీపీకి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా

## నివాళులర్పించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తాను అని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 420 హామీల లో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చకుండ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాడు మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలోకాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నీ కూడా అమలు చేసే వరకి ప్రభుత్వాన్ని ఇలా నిలదీస్తూనే ఉంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్, మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంటా సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్, మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల శ్రీనివాస్, ఆర్.బి నగర్ కౌన్సిలర్ కొనమొల్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు దీప మల్లేష్, శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్ బాయ్, శంషాబాద్ బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిన్న గండు రాజేందర్,హనుమంతు, భాస్కర్ పరంధాములు వివిధ గ్రామాల నుంచి మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు ఎంపీటీసీల వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగి లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు



**వికారాబాద్,జనవరి 30( ప్రజాక్షేత్రం):**

జిల్లా పరిగి పట్టణంలో కల్తీ అల్లం పేస్ట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల అనుసరం గురువారం నాడు జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం. ప్రశాంత్ వర్ధన్ మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్ పైన దాడులు నిర్వహించి 80 కేజీ ల అల్లం వెల్లులి పేస్ట్ పట్టుకొని సిజ్ చేసి, పరిగి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహారపదార్థాలు అమ్మిన తయారు చేసిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు.

## చౌడేశ్వరి దేవి ఉత్సవాలకు రండి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కు ఆహ్వానం



**వనపర్తి,జనవరి 30 (ప్రజాక్షేత్రం):**

పెబ్బేరు పట్టణ కేంద్రంలో నేడు ఘనంగా నిర్వహించే చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ తరపున జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆహ్వానం పలికినట్లు కమిటీ సభ్యులు యుగంధర్ రెడ్డి,శ్రీహరి రాజులు తెలిపారు.చౌడేశ్వరి దేవి జాతరకు పెబ్బేరు పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారని అమ్మవారి దర్శనం చేసుకొని పునీతులు కావాలని భక్తులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతోపాటు,కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లను ఆహ్వానించినట్లు వారు తెలిపారు.

## గాడి తప్పిన గాంధీ వారసుల గారడి పాలన

- బంట్వారంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**వికారాబాద్,జనవరి 30 ( ప్రజాక్షేత్రం):**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశానుసారం ఈరోజు బంట్వారం మండల కేంద్రంలో, 6 గ్యారంటీల గారడీ మేనిఫెస్టో 420 హామీలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరుపై మహాత్మగాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందమీది శివకుమార్, ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్,వార్డ్ నెంబర్ పిల్లి కళ్ళ అశోక్ కుమార్,బి శ్రీనివాస్, మబ్బు రాజు, సీనియర్ నాయకులు మాణ్యయ్య,చిరంజీవి,ఎర్ర అనంతి,నగేష్,నర్సిములు, ప్రకాష్,అశోక్,జి.నరేష్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆలస్యానికి కారణమిదే..

- మందకృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్

**నాగర్ కర్నూల్ జిల్లా జనవరి 30(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి మాలలే పెత్తనం చెలాయిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు.





హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన "లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ నాగర్ కర్నూల్ జిల్లాలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోరుకునే 58 కులాలది ధర్మపోరాటమని.. మాలలది స్వార్థం స్వలాభమని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేస్తామని తీర్మానం చేశారని గుర్తుచేశారు. మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణ అమలు కోసమే "లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు" కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎందుకు ఉద్యోగాల భర్తీ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో శాసించే స్థాయిలో మాలలు ఉండబట్టే సుప్రీంకోర్టు తీర్పు అమలు కావడం లేదని విమర్శించారు. మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణ, ప్రధాన మంత్రులు వర్గీకరణకు అనుకూలమేనని గతంలో చెప్పిన ఎందుకు అమలు కావట్లేదని నిలదీశారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్‌లకు సలహాదారులు మాల ఐఏఎస్ అధికారులు కాబట్టే వర్గీకరణ జరగలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో ఒకరికి పదవి అంటారు కానీ అమల్లోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఓ రెండు కుటుంబాలకే సకల సౌకర్యాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

# అక్రమ నిర్మాణం నేలమట్టం చేసిన పంచాయతీ అధికారులు

- ప్రజాక్షేత్రం వరుస కథనాలకు స్పందించిన డిఎల్పిఓ అనిత.
- మండలంలో అక్రమాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదు.



**కొండాపూర్ జనవరి 30(ప్రజాక్షేత్రం):**

అక్రమ నిర్మాణాలపై స్పందించని పంచాయతీ అధికారులు అనే శీర్షిక ప్రజాక్షేత్రం వరుస కథనాలపై మంగళవారం మధ్యాహ్నం జిల్లా అధికారి డి ఎల్ పి ఓ అనిత తోపాటు మండల ఎంపీ ఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవీన్ లు కలిసి మంగళవారం మధ్యాహ్నం శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్‌లో అక్రమ నిర్మాణ పనులు ప్రహరి గోడ,ఆర్చ్ నిర్మాణం పనులు కొనసాగుతుండగా నోటీసులు ఇచ్చిన వినకుండా నిర్లక్ష్యం వహించిన మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194,16, లో జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు ఉక్కు పాదం మోపి అక్రమ నిర్మాణాలు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ అనిత మాట్లాడుతూ మండలంలో గ్రామ మండల పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన తగు చెడ్డపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# న్యాయం కోసం పోరాటం చేస్తున్న గిరిజన మహిళపై గిరిజనేతరులు బెదిరింపులు

- గిరిజనుల హక్కులు చట్టాలు తుంగ్గలోకి తొక్కేలా నేను అమ్మేను నేను కొన్నాను అంటున్న గిరిజనేతరుడు




**అల్లూరు జిల్లా,జనవరి 30(ప్రజాక్షేత్రం):**

అల్లూరి జిల్లా, హుకుంపేట ప్రధాన కేంద్రంలో ఒక గిరిజన మహిళ తన స్థలం కబ్జా చేసి ఒక గిరిజనేతరుడు అక్రమ భవనం నిర్మించాడని ఇప్పించాలని కోరుతూ గత 4 రోజులుగా పసి కూనతో ఆమె పోరాటం చేస్తున్న సంగతి విధితమే.నేడు ఈ భూకబ్జాలో సంచలన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి ఈ సంఘటన పూర్తిగా 1/70 చట్టం గిరిజనుల హక్కులు చట్టాలు,తొంగ్గలోకి తొక్కేలా మారింది.ఆదివాసి చట్టాల ప్రకారం గిరిజనేతరులు ఇక్కడ శాశ్వత భవనాలు కట్టకూడదు ఆ విషయం అందరికీ తెలిసిందే కానీ నేడు ఏకంగా ఒక గిరిజ నేతరుడు అది కూడా ఇతర రాష్ట్రానికి చెందిన అలీ అనే వ్యక్తి ఈ స్థలం నేను కొన్నాను తరువాత నేను అమ్మేను అని బహిరంగ ప్రకటనలు చేస్తున్నా డు.దీన్ని బట్టి చూస్తే మన్యంలో రాబోయే రోజుల్లో గిరిజనుల మనుగడ కూడా కష్టమే అనే తీరు నేడు కనిపిస్తుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే గిరిజనుల హక్కులు చట్టాలు కాపాడేందుకు పోరాటాలు చేస్తున్నామన్న నాయకులు నేడు జాడ కనిపించకపోవడం ఆశ్చర్యకరంగా మారిందని ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కనీసం ఆమెకు న్యాయం జరగడం మాట దేవుడెరుగు కనీసం సంఘీభావం తెలిపేందుకు కూడా ఎవరు ముందుకు రాకపోవడం వెనుక ఆంతర్యంమేమిటో ప్రశ్నార్థకంగా మారింది.నేడు ఆమె మాట్లాడుతూ గిరిజనుడు భవనం అన్నప్పుడు దీక్ష చేస్తున్న నాపై గిరిజనేతరుల దౌర్జన్యం చేయడం దాడి చేసేందుకు దిగడం హెచ్చరికలు జారీ చేశారంటే ఇది గిరిజనేతరుడు ఆక్రమించినట్టు కాదా అని ఆమె ప్రశ్నించింది.అలాగే అలీ అనే వ్యక్తి ధనవంతుడు కావడంతో ఒకవైపు అధికారులను మరోవైపు రౌడీ మూకలను వాడుకుంటున్నాడని నాకు నా భర్తకు నా బిడ్డకు పలువురు ఇక్కడ నుంచి ఖాళీ చేయకపోతే నీ అంతు చూస్తామని హెచ్చరిస్తున్నారు దీన్నిబట్టి చూస్తే మాకు ప్రాణహాని ఉంది మాకు జరగరానిది ఏమైనా జరిగితే దీనికి కారణం అలీ మరియు ఆయనకు చెందిన వారు మాత్రమే కాకుండా బినామీలు కూడా బాధ్యులని చెబుతూ నన్ను ఖాళీ చేయమని హెచ్చరించిన గిరిజనేతురులపై నేను జిల్లా అధికారులకు తెలియజేసి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు.

# విద్యుత్ మీటర్ రీడర్ల క్యాలెండర్ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వి తేజ

**విశాఖపట్నం,జనవరి 30(ప్రజాక్షేత్రం):**



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి మీటర్ రీడర్లు సంబంధించిన వాల్ క్యాలెండర్‌ను ఈపీడీసీఎల్ సీఎండి పృథ్వి తేజ విశాఖపట్నంలోని కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,విద్యుత్ మీటర్ రీడర్ల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం బాల కాశి, మీటర్ రీడర్ల విశాఖ జిల్లా నాయ కులు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీటర్ రీడర్ల ప్రధాన సమస్యలైనా ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించడం, సంస్థలు మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, వేతనాల పెంపు వంటి ప్రధాన డిమాండ్ పై నాయకులు సిఎండితో మాట్లా డటం జరిగింది.సిఎండి స్పందిస్తూ మీటర్ రీడర్ల సమస్యలు అన్నిం టిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు,ఎస్ క్రో అకౌంటు ద్వారా వేతనాలు చెల్లించడం వచ్చే నెల నుండి ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమంతు, సత్య నారా యణ తదితరులు పాల్గొన్నారు.